# Visit of External Affairs Minister to Bangladesh and Bhutan

April 27, 2022

# విదేశీ వ్యవహారాల మంత్రి బంగ్లాదేశ్ మరియు భూటాన్ పర్యటన

ఏప్రిల్ 27, 2022

1. విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2022 ఏప్రిల్ 28-30 తేదీల్లో బంగ్లాదేశ్ మరియు భూటాన్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు.

2. ఈ పర్యటన సందర్భంగా ఈఏఎం, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి గౌరవనీయ షేక్ హసీనాను కలుసుకుంటారు. బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి గౌరవనీయ డా. ఎ. కె. అబ్దుల్ మోమెన్‌తో కూడా ఆయన చర్చలు జరుపుతారు. ఈఏఎం రాబోయే బంగ్లాదేశ్ పర్యటన అనేది తరచుగా జరుగుతున్న ఉన్నత స్థాయి ద్వైపాక్షిక పర్యటనలు మరియు సమావేశాల నేపథ్యంలో, ప్రత్యేకించి ఇరు దేశాల దౌత్య సంబంధాలకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చోటు చేసుకుంటోంది. చివరిసారిగా బంగ్లాదేశ్‌లో ఈఏఎం 2021 మార్చిలో పర్యటించారు.

3. 2020 మార్చి తర్వాత భూటాన్‌లో పర్యటించిన ఉన్నత స్థాయి విదేశీ ప్రతినిధిగా విదేశీ వ్యవహారాల మంత్రి నిలుస్తారు. ఇరు దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో పెనవేసుకున్న గొప్ప ప్రాధాన్యతను ఇది ప్రతిబింబిస్తుంది. ఈ పర్యటన సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రి, భూటాన్ రాజు గౌరవనీయ జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌తో భేటీ అవుతారు; భూటాన్ ప్రధాని లియోంచెన్ డా. లోటే షెరింగ్‌ను కలుసుకుంటారు; అలాగే తన సహచర భూటాన్ విదేశాంగ మంత్రి లియోన్‌పో డా. టాండి దోర్జీతో సమావేశమవుతారు.

4. భారత్ మరియు భూటాన్ ఒక ప్రత్యేకమైన మరియు కాలపరీక్షకు తట్టుకుని నిలబడిన ద్వైపాక్షిక సంబంధాలను కలిగి ఉన్నాయి, ఇది అత్యంత విశ్వాసం, సద్భావన మరియు అవగాహనతో కూడినవి. ఈ పర్యటన సందర్భంగా,

పరస్పర ఆసక్తి గల అన్ని అంశాలను ఇరు పక్షాలు చర్చించనున్నాయి. వీటిలో రాబోయే ఉన్నత స్థాయి సమావేశాలు, ఆర్థికాభివృద్ధి మరియు జల విద్యుత్ సహకారం కూడా ఉన్నాయి.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.